

# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పేజీలు : 4 | సంపుటి : 01 | - సంచిక 184 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సోమవారం 07- 10 - 2024 | వెల - 2

Digital Edition



L.K.R COLLEGE OF NURSING

(Affiliated to Dr. N.T.R U.H.S Vijayawada)

Near J.V.R.R. ITI, V.C. Colony, Nandyal - 518502

అడ్మిషన్లు జరుగుచున్నవి

4 సం॥ల B.Sc., నర్సింగ్ కోర్స్,

అర్హత: ఇంటర్ Bi.P.C., మరియు ఒకేషనల్ నర్సింగ్ పాస్ అయిన విద్యార్థినీ, విద్యార్థులు EAPCET అర్హత సాధించిన వారు అర్హులు.

(మేనేజ్‌మెంట్ కోటా నందు కొన్ని సీట్లు కలవు)

పూర్తి వివరములకు: 85200 10739, 85200 23866


జె.లక్ష్మీకాంత రెడ్డి, చైర్మన్


# తెలుగుతమ్ముళ్ళ అరాచకం

నంద్యాల అర్బన్ అక్టోబర్ 6(రిపబ్లిక్ న్యూస్)

- పచ్చని పాల కొమ్మ చెట్టు నరికివేత
- స్థలంను కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
- డాక్కుమెంట్లలో సర్వే నెంబర్ ఒకటి అప్రూవల్‌లో మరోకటి
- సర్వే నెంబర్లతో ఎల్‌టిపి ఇంజినీర్ మాయాజాలం
- అధికార పార్టీ అండ,దండకు అప్రూవల్ ఇచ్చిన మున్సిపాల్టీ అధికారులు
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన శరావేగంగా అక్రమ నిర్మాణ పనులు
- పోరాటాలకు సిద్దమవుతున్న హైందవ సంఘాలు

వివరాలు 2లో




దిశలు:

తూర్పు : మున్సిపల్ కాంప్లెక్స్

పడమర : రోడ్డు

ఉత్తరం : గవర్నమెంటు వారి బైలు స్థలం

దక్షిణం : రోడ్డు


ఈ దిశలకు లోనైన తూ-ప:18అడుగులు;ఉ-ద:24అడుగులు గల (48చ॥గ॥లు) ఇందు అర్థం రాశిన 24చ॥గ॥లు గల చ॥గ॥1కి రు.21,000/-ల ప్రకారం ఈ ఆస్తి విలువ రు.5,0 000/-లు ఈ ఆస్తి ఎన్.కె.రోడ్ ఏరియాకు చెంది స.నెం:888పి1లో కలదు.

4వ అయిటం:

Authority0Name : Nandyal Municipality
Application No. :1017/0211/B/Nan/NKR/2022
Owner Name.:1. VAKA RAMA PRASAD 2. VAKA VARA PRASAD 3. VAKA SIVA SANKAR
Application URL : https://apdpms.ap.gov.in:443/Bpamsclient/Common/AppDetails.aspx?dec=BZoWMlh9Sp6pQQKhTK+R038HgOyMJP8khAiDNuybI4z446RboGq5yd3D11v1JvJi

## రేపు ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

## మోదీతో కీలక భేటీ!



సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారైంది. రేపు మధ్యాహ్నం ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు. రెండు రోజుల పాటు ఆయన ఢిల్లీలో పర్యటించనున్నారు. సీఎం చంద్రబాబు పర్యటన వివరాలు ఏపీ సీఎంఓ ప్రకటన విడుదల చేసింది. కాగా ఈ పర్యటనలో సీఎం చంద్రబాబు ప్రధాని మోదీతో సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు.

రేపు మోదీ.. ఎల్లుండి అమిత్ షా..

రేపు మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకోనున్న సీఎం చంద్రబాబు.. సాయంత్రం 4.30 గంటలకు ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు. అనంతరం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ కానున్నారు. కాగా మంగళవారం కేంద్ర మంత్రులు అమిత్ షా, గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో సమావేశం అవుతారు. పలు కీలక అంశాలపై వారితో చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల ఏపీలో కురిసిన భారీ వర్షాలకు కారణమైన బుడమేరు వరదలపై కేంద్రానికి నివేదిక ఇచ్చిన తర్వాత ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు సమావేశం కావడం ఇదే తొలిసారి. రైల్వే జోన్, ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో రగులుతున్న సెయిల్‌లో విశాఖ ఉక్కు విలీనం, వరద నిధులపై మోదీతో చర్చించనున్నట్లు సమాచారం. అలాగే ఈ పర్యటనలో ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నుంచి వస్తున్న నిధుల్లో ఆటంకం లేకుండా చూడాలని చంద్రబాబు ప్రధాని మోదీని కోరనున్నట్లు తెలుస్తోంది.

## తిరుమల లడ్డూ వివాదం ఎఫెక్ట్..

# ఆ ఆలయంలో సరకులు వెనక్కి..



విజయవాడ అక్టోబర్ 6(రిపబ్లిక్ న్యూస్)

దసరా మహోత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తుతున్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే అమ్మవారి ఉత్సవాలకు భక్తులు భారీగా వస్తున్నారు. అయితే సీఎం చంద్రబాబు ఆదేశాలతో అధికారులు ఉత్సవాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశారు.

2లో

## అప్పుడే వచ్చి ఉంటే..

## నేడు ఈ పరిస్థితి ఉండేది కాదు



**అమరావతి, సెప్టెంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్):** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కార్మిక సంఘాల్లో నెలకొన్న ఆందోళనను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆదివారం అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకు వెళ్తానని వారికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... విశాఖ ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం చేసిన త్యాగాలు మరచిపోవద్దన్నారు. పరిశ్రమను కాపాడుకోవాలనే భావోద్వేగం కార్మికులు, ఉద్యోగులు, వారి సంఘాల్లో ఉండాలని పేర్కొన్నారు. ఉద్యోగులు, కార్మికులు, భూ నిర్వాసితులు ప్రతిపాదనలు.. కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తానని ఈ సందర్భంగా వారికి పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఈ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు..

32 మంది బలిదానాలు, 16 వేల మంది నిర్వాసితుల త్యాగాల ఫలితమని ఆయన గుర్తు చేశారు. అలా 24 వేల ఎకరాలు భూ సేకరణతో విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అయిందని తెలిపారు.

2లో



## మావోయిస్టు ముక్త్ భారత్‌కు డెడ్‌లైన్ ఫిక్స్!

## సీఎంలతో అమిత్ షా దిశానిర్దేశం..

వరుస ఎన్‌కౌంటర్లతో డైలీ హెడ్‌లైన్స్. మావోయిస్టులకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు డెడ్ లైన్స్. అదే ఆపరేషన్ కగార్. టార్గెట్..! మావోయిస్టు ముక్త్ భారత్. డెడ్‌లైన్ 2026. లాస్ట్ ఇయర్.. ఇదే టాపిక్ మీద కేంద్ర హోం మంత్రి అన్ని రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. కేలండర్‌లో వన్ ఇయర్ తిరిగేసరికి డజన్ల సంఖ్యలో ఎన్‌కౌంటర్లు జరిగాయి. ముఖ్యంగా దండకారణ్యంలో మావోయిస్టులకు పెట్టని కోటగా ఉన్న అబూజ్‌మఢ్ లోకి చొరబడి మరీ నక్సల్స్‌ని లేపేస్తున్నాయి భద్రతా దళాలు.

2లో

## యూపీలో 10 అసెంబ్లీ స్థానాలకు త్వరలో ఉపఎన్నికలు..



దేశంలో ఒక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే మరో రాష్ట్రంలో సందడి మొదలవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు లేకపోతే ఏదో ఒక రాష్ట్రంలో లోక్‌సభ లేదా అసెంబ్లీలకు జరిగే ఉపఎన్నికలు సైతం యావత్ రాష్ట్రం దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. అధికార విపక్షాలకు ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయి. తాజాగా హర్యానా, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ఫలితాలు కూడా వెల్లడికాలేదు..

4లో

## పుంగనూరు చిన్నారి హత్య కేసులో వీడిన మిస్టరీ..

## పగతో రగిలిన ఓ కిరాతకురాలి ఘాతుకం

చిత్తూరు, అక్టోబర్ 6(రిపబ్లిక్ న్యూస్)



2లో

## అప్పుడే వచ్చి ఉంటే..
## నేడు ఈ పరిస్థితి ఉండేది కాదు

ప్రభుత్వ రంగ సంస్థలు బతకాలని తాను కోరుకుంటానని ఈ సందర్భంగా పవన్ పేర్కొన్నారు. అలాగే సహకార విధానంలో ఉన్నవి సైతం నిలబడాలని తాను ఆకాంక్షిస్తానన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్.. ప్రయివేటీకరణ చేయాలనే ప్రతిపాదన వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్ళి మాట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగా పవన్ గుర్తు చేసుకున్నారు. కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాని కలిసి పలువురు త్యాగాలు, పోరాటాలతో ఈ పరిశ్రమ ఏర్పాటైందని తాను వివరించానని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద గతంలో సభ నిర్వహించి ఉద్యోగ, కార్మిక సంఘాలు అన్నీ ఒక తాటిపైకి వచ్చి అఖిల పక్షంతో కేంద్రం వద్దకు వెళ్ళి.. విజ్ఞాపన ఇద్దామని చెబితే ఎవరూ ముందుకు రాలేదని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజే అందరూ కలసి వచ్చి ఉంటే ఇప్పుడు ఇంతగా ఆందోళన చెందాల్సిన అవసరం అయితే ఉండేది కాదన్నారు.

ప్రస్తుతం మీ ఆందోళనను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తానని స్టీల్ ప్లాంట్ కార్మిక నేతలకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక స్టీల్ ప్లాంట్‌లో ప్రస్తుతం 12,500 మంది ఉద్యోగులతోపాటు 14 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని ఈ సందర్భంగా పవన్ దృష్టికి వారు తీసుకు వెళ్లారు. అలాగే ఈ సంస్థ ప్రైవేటీకరణ సైతం ఆపాలని డిప్యూటీ సీఎం పవన్‌కు వారు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై విధంగా స్పందించారు.

## పుంగనూరు చిన్నారి
## హత్య కేసులో వీడిన మిస్టరీ..

చిత్తూరు జిల్లా పుంగనూరులో ఆరేళ్ల చిన్నారి దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు తాజాగా మిస్టరీని ఛేధించారు. ఈ కేసుపై జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. చిన్నారి హత్యకు ఆర్థిక లావాదేవీలే కారణమని అన్నారు. పుంగనూరులో జరిగిన మైనర్ బాలిక హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇద్దరు మహిళలతోపాటు ఒక మైనర్ బాలుడిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. అరెస్టు చేసిన వారిలో తల్లి, కూతురుతోపాటు మైనర్ బాలుడు ఉన్నారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు దశలో ఉందని, విచారణ పూర్తయ్యాక మరిన్ని వివరాలు వెల్లడిస్తామన్న ఎస్పీ తెలిపారు.

**అసలేం జరిగిందంటే..**

హత్యకు గురైన ఆరేళ్ల చిన్నారి తండ్రి స్థానికంగా ఉంటున్న హసీనా అనే ఓ మహిళ వద్ద రూ.మూడున్నర లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అయితే ఆమెకు తిరిగి రుణం డబ్బు సకాలంలో చెల్లించలేకపోవడంతోపాటు ఆమెను దూషించాడు. పైగా సివిల్ కోర్టులో కేసు వేస్తానని బెదిరించాడు కూడా. దీంతో సదరు మహిళ అతనిపై పగ పెంచుకుంది. ప్రతీకారంతో రగిలిపోయిన ఆమె.. ఇంటి వద్ద ఆడుకుంటున్న చిన్నారిని తన వెంట తీసుకెళ్లింది. చిన్నారిని నేరుగా తన ఇంటికి తీసుకెళ్లి భోజనం పెట్టింది. అనంతరం హసీనా, ఆమె కుమార్తె రేష్మ, మరో మైనర్ బాలుడు అఖిల్ సహాయంతో చిన్నారి ముక్కు, నోరు గట్టిగా మూసి ఊపిరాడకుండా చేసి హత్యకు పాల్పడింది. హత్య అనంతరం చిన్నారిని బైక్ పై తీసుకెళ్లి సమ్మర్ స్టోరేజ్‌లో పడేసి ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. చిన్నారి కనబడకుండా పోయిన రోజునే హత్య చేసి సమ్మర్ స్టోరేజ్‌లో పడేశారు. మూడు రోజుల తర్వాత బాలిక మృతదేహం లభ్యమైంది.

ఈ హత్యకు పాల్పడిన హసీనా, ఆమె కుమార్తె రేష్మ, హత్యకు సహకరించిన మైనర్ బాలుడు అఖిల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈచిన్నారి శరీరంపై ఎలాంటి గాయం లేవని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ.. చిన్నారిని హత్య చేసిన వారిని పక్కా ఆధారాలతో అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. మీడియాపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస నిబంధనలు పాటించకుండా కొన్ని ఛానెళ్లు చిన్నారి పేరు, ఫొటోలను ప్రసారం చేశారన్నారు. ఇలాంటి విషయాల్లో మీడియా బాధ్యతగా ఉండాలని హెచ్చరించారు.

## మాట తూలితే... మంటలే!

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నిన్నటివరకు మనకు కనిపించిన జాడ్యం ఇప్పుడు తెలంగాణ రాజకీయాలకు విస్తరించింది. జగన్మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నంత వరకు ఆయన పార్టీకి చెందిన కొంతమంది కాలకేయుల వలె చెలరేగిపోతూ... వారూ వీరూ అన్న తేడా లేకుండా ఇళ్లలోని ఆడవాళ్లను కూడా వదలకుండా శీల హననానికి పాల్పడేవారు. ఇప్పుడు ఈ సంస్కృతి తెలంగాణకు వ్యాపించింది. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మురికి నోళ్లకు తాళం పడింది. ఇప్పుడు తెలంగాణ వంతు వచ్చింది. సినీ పరిశ్రమకు చెందిన అక్కినేని నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయ్యాయి. దీంతో సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఒక్క తాటిపైకి వచ్చి మంత్రి సురేఖ వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. కారణమేమైనా సురేఖ అన్న మాటలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయి. రాజకీయాల్లో అసహనం ఏర్పడి హద్దులు చెరిగిపోతున్నాయి. ఇందుకు సోషల్ మీడియా వేదిక అవుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి సురేఖ మెడలో బీజేపీ ఎంపీ రఘునందనరావు నూలు దండ వేశారు.

మామూలుగా మన సంప్రదాయం ప్రకారం పరాయి స్త్రీల మెడలో పూల దండలు వేయరు. ఆ రోజు అనుకోకుండా రఘునందనరావు మంత్రి మెడలో నూలు దండ వేశారు. అప్పుడు మంత్రి సురేఖ కూడా దాన్ని మామూలుగానే తీసుకున్నారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో సురేఖను ఉద్దేశించి అసభ్యకరంగా ప్రచారం మొదలయింది. మంత్రి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. దీంతో సురేఖ మనస్తాపం చెంది విలేకరుల సమావేశంలో విలపించారు. తనను బాధించేలా ట్రోలింగ్ జరగడం వెనుక మాజీ మంత్రి కేటీఆర్ ఉన్నారని సురేఖ ఆరోపించారు. ఈ వ్యవహారం అంతటితో ముగిసిందని అందరూ అనుకున్నారు. అయితే మనసుకు కష్టమనిపించిన సురేఖ అంతటితో ఆగకుండా కేటీఆర్‌పై దాడిని పెంచారు. కేవలం కేటీఆర్‌ను టార్గెట్ చేసుకొని ఉంటే వేరే విధంగా ఉండేది. ఆమె అలా చేయకుండా కేటీఆర్ తన స్వార్థంతో సినీ ప్రముఖుల జీవితాలతో ఆడుకున్నారని, ప్రముఖ హీరోయిన్ సమంత విడాకులు తీసుకోవలసి రావడానికి కేటీఆర్ కారణం అంటూ అక్కినేని నాగార్జున కుటుంబాన్ని కూడా వివాదంలోకి లాగారు. దీంతో సినిమా పరిశ్రమ మండిపడింది. మంత్రి సురేఖ కూడా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. కాలు జారినా వెనక్కు తీసుకోవచ్చు కానీ, నోరు జారితే తీసుకోలేము అంటారు. ఇక్కడ కూడా అదే జరిగింది. సురేఖ%-%కేటీఆర్‌కు మాత్రమే పరిమితం కావాల్సిన వివాదం... మంత్రి మాటలతో సినీ పరిశ్రమను ఏకం చేసింది. సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ తన వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని చెప్పుకోవాల్సిన సురేఖ, అదుపు కోల్పోయి... కేటీఆర్‌ను టార్గెట్ చేసుకున్నానన్న భ్రమలో నాగార్జున కుటుంబాన్ని టార్గెట్ చేసుకున్నారు. దాంతో సురేఖకు రాజకీయంగా లాభం జరగకపోగా... ఆమెకూ, కాంగ్రెస్ పార్టీకీ నష్టం జరిగింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చొరవ తీసుకొని ఈ వివాదానికి ఇంతటితో ముగింపు పలకాలని విజ్ఞప్తి చేసినా సినీ ప్రముఖులు శాంతించలేదు. ఫలితంగా వ్యవహారం కాంగ్రెస్ మెడకు చుట్టుకుంది. మాజీ మంత్రి కేటీఆర్‌కు కొంతమంది సినీ హీరోయిన్లతో అనైతిక సంబంధాలు ఉన్నాయని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఆరోపించేవారు. అయితే, ఇప్పటిలా మాట్లాడకుండా జాగ్రత్తపడ్డారు. సినిమా పరిశ్రమకు చెందిన వారికి, ముఖ్యంగా హీరోయిన్లకు ఎంత గ్లామర్ ఉన్నా, వారిని చులకనగా చూసిన సందర్భాలు కూడా ఎన్నో. హీరోయిన్లపై చిన్నచూపు ఎప్పటి నుంచో ఉంది. మంత్రి సురేఖ అనవసరంగా హీరోయిన్ సమంత పేరు ప్రస్తావించడమే కాకుండా... తాను తన కళ్లతో చూసినట్టుగా, చెవులతో విన్నట్టుగా ఏదేదో మాట్లాడారు. కండరాల వ్యాధితో బాధపడిన సమంత పట్ల ప్రజల్లో సానుభూతి ఏర్పడింది. నాగ చైతన్యతో ఆమె విడాకులు తీసుకోవడాన్ని కూడా అభిమానులు జీర్ణించుకోలేకపోయారు. నాగ చైతన్యకు ఈ మధ్యనే మరో హీరోయిన్ శోభిత ధూళిపాళ్లతో నిశ్చితార్థం అయింది. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ చేసిన విమర్శలు శృతిమించి గురితప్పాయి.





# తెలుగుతమ్ముళ్ళ ఆరాచకం







24-06-2024 10:28
22-06-2024 18:56
21-06-2024 15:38
28-07-2022 13:17
28-07-2022 13:15
28-07-2022 13:13
25-07-2022 11:11
22-07-2022 20:02
12-07-2022 17:37

గత నెల రోజులుగా నంద్యాల పట్టణంలో పాలకొమ్మ చెట్టు రగడ సోషల్ మీడియాలో హల్‌ఛల్ చేస్తుంది. అంతే కాకుండా కౌన్సిల్ సమావేశంలో పాలకొమ్మ చెట్టు నరికివేసి దుకాణాలు అక్రమంగా నిర్మిస్తుంటే మున్సిపాల్టీ అధికారులు ఏమి చేస్తున్నారని సభ్యులు ప్రశ్నించడంతో పట్టణంలో సంచలనం సృష్టించింది. తెలుగుతమ్ముళ్ళ కబ్జాపై రిపబ్లిక్ న్యూస్ సమగ్ర కథనం....పట్టణంలో హిందువులు పండుగలకు, వివాహాలకు శతాబ్దాలుగా పూజలు

అందుకుంటున్న పాలకొమ్మ చెట్టు తెలుగుతమ్ముళ్ళ కబ్జా చెరకు గురయ్యింది. సాయిబాబా ఆలయం సమీపంలోని నాగుల కుంటదేవాలయం వద్ద వందల సంవత్సరాలుగా పాలకొమ్మ చెట్టు వెలసింది. ఈ మహా వృక్షాన్ని హిందువులు సుంకులమ్మ, జంబులమ్మకు వేడుకలు చేసినప్పుడు బోనాలు తీసుకొనిపోయేటప్పుడు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. హిందూ వివాహాలలో పాలకొమ్మ చెట్టుకు పూజ చేసిన అనంతరం చెట్టు కొమ్మను తీసుకొని ఊరేగింపుగా రావడం సాంప్రదాయంగా ఉంటుంది. 2017 సంవత్సరంలో మున్సిపాల్టీ అధికారులు రోడ్ల విస్తరణ చేపట్టినప్పుడు కూడా దేవాదాయ శాఖకు చెందిన నాగులకుంట శివాలయం, సమీపంలోని పాలకొమ్మ చెట్టును కొట్టకుండా విస్తరణ చేయడం జరిగింది. కానీ అప్పటి అధికారంలో ఉన్నతెలుగుతమ్ముడు , అప్పటి కౌన్సిలర్ కన్నుఈ పాలకొమ్మచెట్టుపై పడింది. వెంటనే కోట్ల విలువ చేసే ఈ స్థలంపై రిజిస్టర్ డాక్యుమెంట్లు సృష్టించి రాత్రికి రాత్రి పచ్చని పాలకొమ్మ చెట్టును కొట్టి వేయడం జరిగింది. వెంటనే నిర్మాణం పనులు మొదలు పెట్టిన మున్సిపల్ అధికారులు అడ్డుకోవడం జరిగింది. దీంతో 2022వ సంవత్సరంలో మున్సిపాల్టీలో టౌన్ ప్లాన్ సెక్షన్ ఉన్నతాధికారిని ప్రసన్నం చేసుకొని ఈ స్థలంపై అప్రూవల్‌కు పావులు కదపడం జరిగింది.అప్రూవల్ వచ్చే సమయానికి టౌన్ ప్లానింగ్ అధికారిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డాక్యుమెంట్లలో ఉన్న సర్వే నెంబర్888పి పాలకొమ్మ చెట్టు సర్వే నెంబర్841 ఒకటి కాదని కొర్రి పెట్టి షాట్ ఫాల్ లో పెట్టడం జరిగింది. కానీ ఎన్‌డియే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కబ్జారాయుడు మరోకసారి అధికార పార్టీ పలుకుబడిని ఉపయోగించి ఎల్‌టీపి ఇంజినీర్ సర్వేనెంబర్ల మాయాజాలంతో షాట్‌ఫాల్‌లో పెట్టిన అప్రూవల్‌నుఈ సంవత్సరం జూన్ 22వతేదిన కంప్యూటర్‌లో పెట్టించి ఆగమేఘాల మీద రెండు రోజులకే అప్రూవల్ చేయించడం మున్సిపాల్టీ అవినీతి లీలలకు నిదర్శనంగా నిలుస్తోంది. ఒకసారి అప్రూవల్‌కు అప్లై చేసిన తర్వాత షాట్‌ఫాల్ లో అధికారి పెడితే ఒక సంవత్సరంలోపు నిర్మాణం చేపట్టకపోతే తిరిగి అప్రూవల్‌కు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. కానీ రెండు సంవత్సరాలు గడిచిన అనంతరం సర్వేయర్ ఇచ్చిన పొజిషన్ సర్టిఫికేట్ లేకుండా, ఈ స్థలం సర్వే నెంబర్ రికార్డులను తనిఖీ చేయకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు అధికార పార్టీ అండ చూసుకొని లంచాలకు అలవాటు పడి గుడ్డిగా అప్రూవల్ ఎలా ఇస్తారని హైందవ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. కబ్జా గురి అయిన స్థలం సర్వే నెంబర్ 841 ప్రభుత్వ, దేవాదాయ శాఖ భూమిగా రికార్డులలో చూపెడుతున్న మున్సిపాల్టీ, రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు నిర్మాణం జరుగుతుంటే నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి.ఈ చెట్టు క్రింద చెప్పులు కుట్టుకొని జీవనం సాగించే శ్రామికులు తమకు ఉపాధి పోయిందని ఈ అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో ఈ అక్రమ నిర్మాణం పనులను మరింత వేగవంతంగా చేయడం మొదలు


survey number and Submitted plan survey number. (A.) The applicant submitted drawing plans survey number : 841 P but the Ownership documents survey number - 888 P1 is not tallied. (B.) The submitted plan site extent is not tallied with Ownership documents. The applicant shall submit Shortfall documents:- 1.) Photographs showing access roads. 2.) Master plan extract indicating the site. 3.) Annexure-3 4.) Sign Drawing Plan Pdf And Apllication Form Of Owner 5.) Sign Drawing Plan Pdf And

పెట్టారు.ఇప్పటికైన మున్సిపాల్టీ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణంను కూల్చివేసి ఇక్కడ తిరిగి పాలకొమ్మ చెట్టును నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమం తప్పదని హైందవ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

## తిరుమల లడ్డూ వివాదం ఎఫెక్ట్..
## ఆ ఆలయంలో సరకులు వెనక్కి..

తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా దేవదాయ, ఆహార భద్రతా శాఖల అధికారులు అప్రమత్తం అయ్యారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాలకు సరఫరా చేస్తున్న ఆహార పదార్థాల నాణ్యత విషయంలో అధికారులు ఎటువంటి రాజీ పడడం లేదు. తిరుమల వేంకటేశ్వరస్వామికి జరిగిన అపచారం నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు.

దేవాలయాల్లో నైవేద్యాలకు వినియోగించే నెయ్యి, జీడిపప్పు, కిస్ మిస్, బెల్లం సహా అన్నప్రసాదానికి సరఫరా చేసే పదార్థాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా దసరా మహోత్సవాల సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. వారికి అందించే అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. కాంట్రాక్టర్ల నుంచి వచ్చే సరకుల్లో ఏమాత్రం లోపం కనిపించినా నిర్మోహమాటంగా వెనక్కి పంపిస్తున్నారు.

దసరా మహోత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తుతున్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే అమ్మవారి ఉత్సవాలకు భక్తులు భారీగా వస్తున్నారు. అయితే సీఎం చంద్రబాబు ఆదేశాలతో అధికారులు ఉత్సవాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశారు. అలాగే అన్నప్రసాదం, అమ్మవారి ప్రసాదం నాణ్యత విషయంలో రాజీపడడం లేదు. నాణ్యత సరిగా లేని 200 బాక్సుల కిస్‌మిస్‌లను ఫుడ్ సెఫ్టీ, ఆలయ అధికారులు ఇవాళ(ఆదివారం) వెనక్కి పంపారు. దసరా ఉత్సవాల్లో సందర్భంగా కాంట్రాక్టర్ మొదటి రోజు పెద్ద సైజులో ఉండే కిస్‌మిస్‌లు సరఫరా చేశారు. అనంతరం నాణ్యత, సైజు తక్కువగా ఉన్న వాటిని పంపడంతో అధికారులు తిరిగి పంపించేశారు. గత 10రోజుల వ్యవధిలో మూడుసార్లు సరకులు వెనక్కి పంపారు.ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్‌పై ఆలయ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒప్పందం ప్రకారం నాణ్యమైన పదార్థాలనే సరఫరా చేయాలని హెచ్చరించారు. ఇప్పటికే 10రోజుల్లోనే మూడుసార్లు వెనక్కి పంపామని, నాణ్యమైన వాటినే పంపాలని ఆదేశించారు. లేకుంటే కాంట్రాక్టు రద్దు చేస్తామని హెచ్చరించారు. మరోవైపు తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యత పెరిగిందంటూ పలువురు భక్తులు చెప్తున్నారు. గతంతో పోలిస్తే లడ్డూ చాలా రుచికరంగా ఉందని భక్తులు చెప్తున్నారని సీఎం చంద్రబాబు ఇటీవల తెలిపారు.

## మావోయిస్టు ముక్త్ భారత్‌కు డెడ్‌లైన్ ఫిక్స్! సీఎంలతో అమిత్ షా దిశానిర్దేశం..

ఇక సోమవారం(అక్టోబర్ 7) మళ్లీ ఢిల్లీలో హోం మంత్రి అమిత్ షా నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మీటింగ్ జరగనుంది. ఈసారి మావోయిస్టుల మీదకు ఏ వ్యూహంతో దూసుకెళ్లనుంది కేంద్రం అన్నదీ హాట్ టాపిక్‌గా మారింది. మావోయిస్టుల అంతం.. తమ పంతం అంటూ డేట్, టైమ్ ఫిక్స్ చేశారు అమిత్ షా. ఈ హై లెవెల్ మీటింగ్‌తో.. అరణ్యకాండలో ఆఖరి పర్వం మొదలు పెట్టేందుకు సిద్ధమవుతున్నవారు. ఇదే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. కేంద్ర హెూ మంత్రి అమిత్ షా.. మార్గదర్శకత్వంలో ఆపరేషన్ కగార్ అప్రతిహతంగా కొనసాగుతోంది. అడవులను జల్లెడ పట్టేదెలా? మావోయిస్ట్‌లకు ఫుల్‌స్టాప్ పెట్టేదెలా? దీనిపైనే హస్తిన కేంద్రంగా మంత్రాంగం సాగుతోంది. గత ఏడాది అక్టోబర్ ఆరో తేదీన కేంద్ర హోం మంత్రి అమిత్ షా టార్గెట్ ఫిక్స్ చేశారు. సరిగ్గా ఏడాది కల్లా భద్రతాబలగాలు ఈ టార్గెట్‌లో చాలావరకు రీచ్ అయ్యాయి. నక్సలిజం సమస్యపై కేంద్రం తాజాగా మరో సమావేశం నిర్వహిస్తోంది. వామపక్ష తీవ్రవాద నిర్మూలనకు 2026 మార్చిని డెడ్‌లైన్‌గా పెట్టింది. అప్పటికల్లా మావోయిస్టులను పూర్తిగా తుడిచి పెట్టెయ్యలన్న లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోంది.

**నక్సల్స్ బాధిత రాష్ట్రాల సీఎంలతో భేటీకి చంద్రబాబు, రేవంత్** మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో కేంద్రం కీలక సమావేశం నిర్వహించనుంది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా భేటీ అవుతారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు అవుతున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ కీలక భేటీలో పాల్గొంటారు. డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, కేంద్ర బలగాల అధిపతులు%ౌ%ఈ భేటీకి హాజరవుతారు. మార్చి 2026 నాటికి దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా రూపుమాపాలని లక్ష్యంగా నిర్దేశించుకున్న కేంద్రం. ఈ మేరకు రాష్ట్రాలకు అవసరమైన సహాయాన్ని అందజేస్తోంది.

**202మంది మావోయిస్టులు హతం**

మావోయిస్టులపై పోరాటంలో రాష్ట్రాలకు సూచనలు, మార్గదర్శకాలు చేస్తోంది కేంద్రం. 2010తో పోల్చితే ఇప్పుడు మావోయిస్టు హింస 72 శాతం తగ్గిందని, మావోయిస్టుల హింస కారణంగా మరణించే వారి సంఖ్య కూడా 86 శాతం తగ్గిందని కేంద్ర హెూం శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 723 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇక, పోలీసులు, భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్లలో 202 మంది మావోయిస్టులు హతమయ్యారు. మరో 812 మంది అరెస్ట్ అయ్యారు. ఇక మావోయిస్టుల ప్రభావిత జిల్లాల సంఖ్య సైతం 38కి తగ్గినట్టు కేంద్రం వెల్లడించింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, మొబైల్ టవర్లు, ఇతర మౌలిక వసతుల కోసం ప్రత్యేక అభివృద్ధి పథకాలు అమలు చేయడంతో పాటు..14,400 కి.మీ పొడవైన రోడ్ల నిర్మాణం, 6,000 మొబైల్ టవర్ల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళుతోంది కేంద్రం.

**మావోయిస్టులను హడలెత్తిస్తున్న కోబ్రా దళాలు** 1960వ దశకంలో బెంగాల్‌లో మొదలైన నక్సలిజంఆ తర్వాత దేశమంతటా వ్యాపించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా నెత్తుటేరులు పారించింది మావోయిస్టు ఉద్యమం. అయితే ఉమ్మడి ఏపీలో ఏర్పాటు చేసిన గ్రే హౌండ్స్ దళాలు.. మావోయిస్టులను సమర్థవంతంగా ఎదుర్కొన్నాయి. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్.. గ్రే హౌండ్స్ దళాల సమన్వయంతో మావోయిస్టులు చావు దెబ్బ తిన్నారు. వరుస ఎన్‌కౌంటర్లతో.. ఏపీ, తెలంగాణలో మావోయిస్టులు కనుమరుగైపోయారు. ఎక్కడో ఒకటి అర చోట్ల తప్ప మావోయిస్టుల ఉనికి కూడా కనిపించడం లేదు. ఈ గ్రే హౌండ్స్‌ని స్ఫూర్తిగా తీసుకున్న కేంద్రం.. సీఆర్పీఎఫ్ దళాల నుంచి మెరికల్లాంటి జవాన్లను ఎంపిక చేసి కోబ్రా బెటాలియన్లను రూపొందించింది.

కోబ్రా బెటాలియన్ల సాయంతో చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, జార?ండ్, బెంగాల్ రాష్ట్రాలు ప్రస్తుతం మావోయిస్టులపై పోరు సాగిస్తున్నాయి. మొదట్లో ఎన్నో ఎదురుదెబ్బలు తిని, భారీ ప్రాణనష్టాలను చవిచూసిన ఈ దళాలు.. చివరకు విజయం సాధించాయి. గత కొన్నేళ్లలో మావోయిస్టులు ఈ ఎన్‌కౌంటర్ ఆపరేషన్లలో తీవ్రంగా నష్టపోయారు. దానికి బెస్ట్ ఎగ్జాంపుల్ అబూజ్‌మఢ్ అడవుల్లో మావోయిస్టులపై భద్రతా బలగాలు పైచేయి సాధించడమే అంటున్నారు నిపుణులు.

**కూలిపోయిన అబూజ్‌మఢ్ కోట**

ఒకప్పుడు ఖాకీలు దూరలేని కారడవి. %జ౯ాఖీ% చేరుకోలేని చిట్టడవి. మావోయిస్టులకు పెట్టని కోట. అదే బస్తర్ దండకారణ్యం. అందులో ఎంత వెతికినా%ౌ% అంతుచిక్కని అబూజ్‌మఢ్ మహారణ్యం. ఒక్క ముక్కలో చెప్పాలంటే అది మావోయిస్టుల హెడ్‌క్వార్టర్స్. ఒకప్పుడు అక్కడ వాళ్లదే రాజ్యం. అయితే ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. ఎర్రకోటలో ఖాకీ తుపాకులు గర్జిస్తున్నాయి. వరుస ఎన్‌కౌంటర్లతో అబూజ్‌మఢ్ నెత్తురోడుతోంది. బస్తర్ మే సవాల్ అంటూ మావోయిస్టులను వాళ్ల అడ్డాలోనే చాలెంజ్ చేసే స్థాయికి బలగాలు వచ్చాయి

**అరణ్యకాండలో ఆఖరి పర్వం**

తాజాగా ఛత్తీస్‌గఢ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ దేశంలోనే రెండో పెద్ద ఎన్‌కౌంటర్. అబూజ్‌మఢ్ అడవుల్లో దంతెవాడ, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులో మావోయిస్టుల క్యాంప్‌పై బలగాలు విరుచుకుపడ్డాయి. ఈ భారీ ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు హతమయ్యారు. ఒకప్పుడు మావోయిస్టులకు పెట్టని కోట అబూజ్‌మఢ్ మహారణ్యం. 6 వేల చదరపు కిలోమీటర్లలో విస్తరించి..దేశంలోనే అతి పెద్ద అరణ్యంగా పేరు తెచ్చుకుంది.

# ఆర్జీయం నందు కంప్యూటర్ సైన్స్ ఇన్నోవేటివ్ స్టూడెంట్ క్లబ్స్ ప్రారంభం.





**నంద్యాల అర్బన్ అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)** ఈరోజు ఆర్జీయం ఇంజనీరింగ్ కళాశాల నందు కంప్యూటర్ సైన్స్ విభాగం నందు కంప్యూటర్ సైన్స్ ఇన్నోవేటివ్ స్టూడెంట్ క్లబ్స్ ప్రారంభోత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సి ఎస్ ఈ విభాగాధిపతి డాక్టర్ కే సుబ్బారెడ్డి గారు ఈ స్టూడెంట్ క్లబ్స్ యొక్క ప్రాధాన్యత గురించి వాటి వల్ల కలిగే లాభాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈ స్టూడెంట్ క్లబ్స్ మొదలు పెట్టడానికి కారణమైన విద్యార్థులను అభినందించారు. సభాముఖంగా అందరు విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఈ క్లబ్స్ ఉపయోగపడతాయని సూచించారు అదేవిధంగా ఈ సభలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ రామిరెడ్డి గారు విద్యార్థులకు ఇటువంటి క్లబ్స్ వల్ల కలిగే లాభాలను గురించి వివరించారు అదేవిధంగా ఈ సభలో డీన్ అండ్ ప్రొఫెసర్ డాక్టర్ జి సునీల్ విజయ్ కుమార్ గారూ అలాగే మరో ఒక ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ మధుసూదన రెడ్డి గారు ప్రసంగించారు ఈ సభలో వివిధ సంవత్సరాలకు సంబంధించిన విద్యార్థులు సి ఎస్ ఈ విభాగంలోని అధ్యాపకులు పాల్గొన్నారు

విద్యార్థులు ఈ క్లబ్స్ ను నిర్వహించడానికి సహకరించిన అధ్యాపకులు పి నవీన్ సుందర్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు





## జిల్లా పోలీస్ అధికారులు

**నంద్యాల క్రైం, అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, చెడు నడత గల వారికినంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ రౌడీ షీటర్లు ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ,చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమన్నారు. ఎక్కడ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డా చర్యలు తప్పవని హెచ్చరించారు.పోలీస్ శాఖ ఆదేశాలను,సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్ అమలుపరుచుట జరుగుతుందని హెచ్చరించారు. పోలీస్ లు మీయొక్క ప్రతి కదలికలను గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతారని జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు.

# బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సందర్శించిన డిల్లీ ప్రతినిధులు

**జాతీయ స్థాయిలో ఉత్తమ పోలీస్ స్టేషన్ల ఎంపిక కోసం ఎన్జీవోస్ ప్రతినిధుల సందర్శన**
**దేశవ్యాప్తంగా 10 పోలీస్స్టేషన్ల గుర్తింపు**
**ఏపీలో మూడు పోలీస్ స్టేషన్లు ఎంపిక**
**అందులో రెండు నంద్యాల జిల్లాలోని బండి ఆత్మకూరు, కొత్తపల్లి స్టేషన్లు**



**బండి ఆత్మకూరు,అక్టోబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):-** కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ జాతీయస్థాయిలో 10 ఉత్తమ పోలీస్ స్టేషన్ లను గుర్తించి అందులోను ఉత్తమ సేవలు అందించిన ఒక పోలీస్ స్టేషన్ ను జాతీయస్థాయిలో ఉత్తమ పోలీస్ స్టేషన్ గా గుర్తించి అవార్డు ప్రధానం చేస్తారు.ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పనితీరు,మహిళల రక్షణ,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు,ఫ్రెండ్లీ పోలీసింగ్ వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకొని జాతీయస్థాయిలో ఉత్తమ పోలీస్ స్టేషన్ల ఎంపిక చేస్తారు.ఇందులో భాగంగా 2023,24 సంవత్సరానికి సంబంధించి దేశ వ్యాప్తంగా కేంద్ర హెూంశాఖ గుర్తించిన పది పోలీస్ స్టేషన్ లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మూడు పోలీస్ స్టేషన్లు ఎంపికయ్యాయి.ఇందులో నంద్యాల జిల్లాలోని బండి ఆత్మకూరు,కొత్తపల్లె పోలీస్ స్టేషన్లు ఎంపిక కావడం గమనార్హం.ఇందులో భాగంగా ఎన్జీవోస్ ప్రతినిధులు రఘునాథ రెడ్డి,హేమంత రెడ్డిలు ఆదివారం బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ స్థితిగతులపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు.

ఈ క్రమంలో స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో వారు



నేరుగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ క్రమంలో ఇన్చార్జి సీఐ అసరర్ భాష,ఎస్సై జగన్మోహన్ లు వారు అడిగిన వాటికి సమాధానం ఇచ్చారు.అంతే కాకుండా పోలీస్ స్టేషన్ పనితీరు,రికార్డుల నిర్వహణ వంటి అంశాల పై వారికి క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అక్బర్,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ధనలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**రుద్రవరం, అక్టోబర్ 6, (రిపబ్లిక్ న్యూస్)** మండల కేంద్రమైన రుద్రవరం లోని అమ్మవారి శాల నందు ధనలక్ష్మీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. శరన్నవరాత్రులలో భాగంగా ఆదివారం అమ్మవారిని ధనలక్ష్మి దేవి అలంకరించారు. ధనలక్ష్మి దేవి అలంకారంలో కొలువుదిరిన అమ్మవారికి ఆర్యవైశ్యులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఆర్యవైశ్య భక్తులకు పూజారులు తీర్థప్రసాదాలు అందించారు

# మంత్రాలయానికి పోటెత్తిన భక్తులు

## భక్తులతో రద్దీగా ఉన్న శ్రీమంఠం ప్రాంగణం

**మంత్రాలయం, అక్టోబరు 6: (రిపబ్లిక్ న్యూస్ )** శ్రీమఠానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు కావటంతో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి వే లాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో మఠం ప్రాంగణం భక్తులతో కిక్కిర్సింది. అన్నపూర్ణ భోజనశాల, మహాముఖద్వారం, మధ్వమార్గ్ కారిడార్, ప్రధాన రహదారులు, రాఘవేంద్ర సర్కిల్, నదితీరం భక్తులతో కోలాహలంగా మారింది. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఏఏవో మాధవశెట్టి, మేనేజర్ వెంక టేష్ జోషి పరిమళ ప్రసాదం కొరత రానీయకండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. రథోత్సవం ఊరేగింపులో పాల్గొని భక్తులు పీఠాధిపతులు సుబుధేంద్ర తీర్థుల ఆశీస్సులు పొందారు. భక్తుల రద్దీ పెరగడంతో లాడ్జీలు, హెూటళ్లు, పూజా సామగ్రికి డిమాండ్ పెరిగింది. సొంత వాహనాల్లో వచ్చిన భక్తులు ప్రధాన రహదారిపైనే వాహనాలు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది.

గజ వాహనంపై ప్రహ్లాదరాయలు

మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు వెండి గజ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. నవరాత్రుల్లో శనివారం తదియను పురస్కరించుకుని పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు పూజలు నిర్వహించారు.

రాఘవేంద్రుడి సన్నిధిలో



ప్రముఖులు

తెలంగాణ రాష్ట్ర బీసీ సెల్ కమిషనర్ నిరంజన్, కర్ణాటక రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మంత్రి మునియప్ప, మంత్రి శివరాజ్ తంగడిగి శనివారం వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. తహసీల్దారు రవి, అనంతపు రాణిక్, జేపీ స్వామి, ఏఎస్ఐ పెద్దయ్య, బిందుమాధవ్, వ్యాస రాజార్, ప్రకాష్ ఆచార్, బసప్ప, రంగస్వామి, వీఆర్వో భీముడు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవిగా వాసవీ మాత



**కందనూలు, అక్టోబరు 6 (రిపబ్లిక్ న్యూస్ ):** జిల్లా కేంద్రం లోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వ హిస్తున్న 54వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వాసవీ కన్యకా పరమేశ్వ రి మాత అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తు లకు దర్శనమిచ్చారు. విశేష పూజా కార్యక్ర మంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి సబి త, మహేందర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి మౌనిక, శ్రీవిక్రమ్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఆకుతోట రాణి, మధుమోహన్, మాదంశెట్టి సునీత, బాలేశ్వర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బి ల్లకంటి హరిబాబు దంపతులతో పాటు ఉత్సవ కమిటీ ఆలయ ప్రధాన అర్చకుడు జోషి పాండురంగయ్యశర్మలు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సామూహిక పూజా కార్యక్రమానికి అనేక మంది జంటలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అదేవిధంగా ఆలయ ఆవరణలో విశేష బిల్వదల, తు లసి అర్చన, పంచ హారతులు డోలోత్సవం, పల్లకి సేవ అనంతరం లక్ష పుష్పార్చన నిర్వహించారు. అనంతరం డాక్టర్ హరిప్రియ రోహిత్‌కుమార్ ఆధ్వర్యంలో వెల్‌బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించి విజేతలకు బహుమతుల ను అందజేశారు. డైనమిక్ మహిళా సిండికేట్ ఆధ్వర్యం లో నిర్వహించిన నృత్య నాటక ప్రదర్శన భక్తులను అల రించింది. ఉత్సవ కమిటీ సభ్యులు ఆకుతోట మధుమో హన్, సూరంపల్లి రాధాకృష్ణ, కొట్ర బలరాముడు, డీవీ నారాయణ, శరత్‌బాబు, మిడిదొడ్డి నీలకంఠం, బిల్లకంటి నందు, సోమిశెట్టి చంద్రశేఖర్, బాదం నరేందర్, కొండూ రు కిరణ్, సంబు పాండు, రామ్మోహన్, ప్రమోద్, హాకీ మ్, కిషోర్, గంధంప్రసాద్, బాదం పరమేశ్వర్, మలిపెద్ది చంద్రశేఖర్, రాఘవేందర్, సాయిశంకర్, ఆకారపు రామ్మోహన్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న గారి వర్ధంతి



తెల్ల దొరల వెన్నులో వణుకు పుట్టించిన రేనాటి గొప్ప యుద్ధ వీరుడు మన ఒడియ రాజుల ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు అక్టోబర్ 6 శ్రీ వడ్డే ఓమన్న గారి 178 వ వర్ధంతి సందర్భంగా నంద్యాలలోని వడ్డెర సంఘం కార్యాలయంలో పూలదండ వేసి టెంకాయ కొట్టి ఆ మహనీయునికి జోహార్లు అర్పించారు .జోహార్ శ్రీ వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగ ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది .వడ్డెర సంగం జాతీయ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల గోపాలు బిజెపి పట్టణ కార్యదర్శి వడ్డె చల్ల మధు వీరి అధ్యక్షతన జరిగినది చల్ల వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూ వడ్డే ఓబన్నగారి వారి త్యాగాల చరిత్రకు ఘన నివాళులర్పించడం జరిగిందన్నారు భారతదేశంలో ముఖ్యంగా పల్లె ప్రాంతాలలో సైతం సరిగా చూడు పోసుకొని సమయంలో దేశ స్వేచ్ఛ స్వాతంత్రల కోసం రాయలసీమ రైతుల హక్కుల కోసం బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి వ్యతిరేకంగా ఆంధ్రదేశంలోని రేనాటి ప్రాంతాల్లో ఒక్క మహా ఉద్యమం జరిగిందన్నారు ఈ ఉద్యమమే రూపిని లక్ష్మీబాయి సిపాయిల తిరుగుబాటుకు నాది పలికింది ఫలితంగా భారత ఉపకాండం అంతట జాతీయ భావం పురుడు పోసుకొని వలస పాలకులకు వ్యతిరేకముగా అనేక సాయుధ పోరాటాలు అహింస పద్ధతిలో జరిగిన ఉద్యమాలు వివిధ సితాంతాలను అనుసరించే వివిధ రాజకీయ పక్షాలు ఉద్యమించి భారత జాతీయ ఉద్యమానికి పునాది వేశాయి ఫలితంగా ఆగస్టు 15 1 9 4 7 న దేశానికి స్వాతంత్రం సిద్ధించింది అని అన్నారు భారత జాతీయ ఉద్యమం అనేక దేశాలలో వలస పాలనాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల కు వ్యతిరేకముగా జరిగిన ఉద్యమాలకు ఉత్ప్రేరకంగా పనిచేసే రవి అస్తమించని సామ్రాజ్యాన్ని నెలకొలపాల అనుకున్న బ్రిటిష్ సామ్రాజ్య పతనానికి దారితీసింది అని అన్నారు అలాంటి భారత జాతీయ ఉద్యమానికి పునాది అయినా రాయలసీమ రైతు హక్కుల ఉద్యమంలో వలస పాలకులకు వ్యతిరేకంగా పోరాడి 18 46 అక్టోబర్ 6న గిద్దలూరు పేరు సోముల మధ్య గల జగన్నాథ కొండపై జరిగిన చివరి యుద్ధంలో వీర స్వర్గీయ మాల అలంకరించిన ఆ మహనీయుడు త్యాగాలను సమర్పించుకుంటూ వారి కి జరిగింది అన్నారు ఈ సమావేశంలో సంపంగి శివ భాస్కర్ గొడ్డెళ్ల మహేష్ దేరంగుల గణ మద్దిలేటి గోగుల బాలకుల కొమ్మరం వెంకటసుబ్బయ్య బత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మీనాక్షి దేవిగా ఉమాదేవి అమ్మవారు





**బండి ఆత్మ కూరు,అక్టోబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అటవీ ప్రాంతంలోని ఓంకార క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా నాల్గవరోజు ఆదివారం ఉమాదేవి అమ్మవారు శ్రీ మీనాక్షీ దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామునే ఆలయ అర్చకులు స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలతో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు.ఈ పూజా కార్యక్రమంలో శ్రీశైలం తెలుగు యువత అధ్యక్షులు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి,కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి అమ్మవారిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు రాజశేఖర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.కాగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకుని స్వామి,అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి వెళ్లి అక్కడ అన్నపూర్ణాదేవిని దర్శించుకున్నారు.కాయ కర్పూరాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు కాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు. క్షేత్రంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి నాగ ప్రసాద్ వసతి సదుపాయాలు కల్పించారు.

# పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

## చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్న చిన్న నాటి స్నేహితులు



**బండి ఆత్మకూరు,అక్టోబర్ 6, (రిపబ్లిక్ న్యూస్ )-** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓంకార సిద్దేశ్వర స్వామి సన్నిధిలో బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 1984,85 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థుల అపూర్వ అపూర్వ కలయిక జరిగింది.మొదట స్నేహితులందరూ ఓంకార సిద్దేశ్వర స్వామిని దర్శించుకొని అనంతరం కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి,దుర్గామాత ఆలయాలను దర్శించుకొని సందడి చేశారు.ఈ క్రమంలో అందరు కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని అందరూ సంతోషంగా కాలక్షేపం చేశారు. తాము స్కూల్ చదివే రోజుల్లో చేసిన స్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఆప్యాయంగా మాట్లాడుకున్నారు.మాట్లాడుకోవడం సరదా సరదాగా ఈ ట్రిప్పు ఓంకారం పుణ్యక్షేత్రంలో 1984 బి85 సంవత్సరం 10 వ తరగతి బ్యాచ్ ఉల్లాసంగా ఉత్సాహంగా గడపడం జరిగింది అనంతరం సహచర వెంకటరమణ తన పౌరాణిక కళ ప్రదర్శన చేయడంతో అందరూ హ్యాపీగా చప్పట్లు కొట్టి అభినందించారు.కాగా కొండపై హ్యాపీగా గడిపిన స్నేహితులందరూ బృందాలుగా కిందికి దిగివచ్చి సోదరీమణి విజయలక్ష్మి సూచన మేరకు 2025 వ సంవత్సరం,అక్టోబర్ మొదటి ఆదివారం అందరు మళ్ళీ మహానంది క్షేత్రంలో కలవాలని నిర్ణయించడం జరిగింది.ఆమె అభిప్రాయానికి అందరూ సుదూర ప్రాంతాల నుండి వచ్చిన స్నేహితులందరూ తమ గమ్యాలకు చేరుకునేందుకు సురక్షితంగా చేరేందుకు అందరూ వీడ్కోలు తెలుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి, జ్ఞానేశ్వర్, కైలాస్, వేణుగోపాల్ రెడ్డి, సురేష్, రవి, రజియా సుల్తానా, సరస్వతి, చిన్న ఉసేనమ్మ,లక్ష్మీ నరసింహ సహజర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

- 23 రాష్ట్రాల నుండి పాల్గొన్న టీంలు
- ఆకట్టుకున్న క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్
- నంద్యాల జిల్లా కేంద్రంగా జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలు
- నంద్యాల శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్, శ్రీ రామకృష్ణ కళాశాలల ఆధ్వర్యంలో.









**నంద్యాల, సెప్టెంబర్ 6, రిపబ్లిక్ న్యూస్ :** నంద్యాల జిల్లా కేంద్రంగా మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా దాదాపు 23 రాష్ట్రాల నుండి క్రీడాకారులు పోటీలలో పాల్గొంటున్నారు. శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 42వ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల ప్రారంభోత్సవానికి ముందు క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అతిధులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం జాతీయ జెండాను సాఫ్ట్బాల్ పోటీల పతాకాలను అతిథులు ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. జాతీయస్థాయి పోటీలను శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ చైర్మన్ డాక్టర్ పి దస్తగిరి రెడ్డి, ఐక్య ఉపాధ్యాయ సంఘాల నాయకుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జాతీయస్థాయి సాఫ్ట్బాల్ సెక్రెటరీ మౌర్య, ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ నాగేంద్ర, కర్నూలు జిల్లా సాఫ్ట్బాల్ సెక్రెటరీ విజయకుమార్ తోపాటు శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ పి షేక్షావల్లి రెడ్డి, 23 రాష్ట్రాల నుండి పాల్గొన్న ఆయా టీమ్ల సెక్రటరీలు బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థలు ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాము ఎలాంటి సహాయ సహకారమైన అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. క్రీడాకారుల్లో నూతన ఉత్సాహం నింపేలా వారికి మెరుగైన వసతులు కల్పిస్తూ పోటీలు ముగిసే వరకు పూర్తి సహకారంగా ఉంటామని అన్నారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థలు చదువులకే కాకుండా క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందని తెలిపేందుకు ఇదే నిర్దర్శనమని గుర్తు చేశారు. జాతీయస్థాయి సాఫ్ట్బాల్ సెక్రెటరీ మౌర్య మాట్లాడుతూ తాను ఎన్నో సాఫ్ట్ బాల్ పోటీల నిర్వహణను చూశానని నంద్యాలలో ఇలాంటి పోటీలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థలు, శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అన్ని ప్రాంతాల్లో నిర్వహించే పోటీల కంటే ఎంతో ప్రత్యేకతను చాటుకుందని, నంద్యాల ప్రాంతం అంటే క్రీడలకు ప్రసిద్ధి అనేందుకు ఇది నిదర్శనమని కొనియాడారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు. జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలు శ్రీ గురు రాఘవేంద్ర, శ్రీ రామకృష్ణ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో మొదటిసారిగా జాతీయస్థాయి పోటీలను నిర్వహిస్తున్న డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి, డాక్టర్ రామకృష్ణారెడ్డి లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ విద్యాసంస్థలు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని ఇలాంటి విద్యా సంస్థలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు మంత్రి ఎన్ఎండి ఫరూక్ తరఫున అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు నంద్యాల జిల్లా వేదిక అవ్వడం ఎంతో శుభ పరిణామమని అన్నారు. నంద్యాల ప్రాంతం అంటే క్రీడలకు ప్రసిద్ధి చెందినదని ఎంతోమంది జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో తమ సత్తా చాటుతున్నారన్నారు. మరెన్నో క్రీడా పోటీలు నంద్యాలలో నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.













# యూపీలో 10 అసెంబ్లీ స్థానాలకు త్వరలో ఉపఎన్నికలు..

మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలపై రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. వీటికి తోడు దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం ఉత్తర్ప్రదేశ్లో 10 అసెంబ్లీ స్థానాలకు సైతం త్వరలో ఉపఎన్నికలు జరగనున్నాయి. వాటిలో ఓ ఎమ్మెల్యే క్రిమినల్ కేసులో దోషిగా తేలి శిక్షకు గురికావడంతో పదవి కోల్పోగా ఖాళీ ఏర్పడితే, మిగతా 9 స్థానాల్లో ఎమ్మెల్యేలు లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసి ఎంపీలుగా గెలుపొందిన కారణంగా ఎమ్మెల్యే పదవులను వదులుకోవాల్సి వచ్చింది.

**10 మంది ఎమ్మెల్యేల్లో 9 మంది లోక్సభకు, ఒకరు జైలుకు..**

కతేహరి (అంబేద్కర్ నగర్), కర్హల్ (మెయిన్పురి), మిల్కీపూర్ (అయోధ్య), మీరాపూర్ (ముజఫర్నగర్), ఘజియాబాద్, మజ్హవాన్ (మీర్జాపూర్), సిషామౌ (కాన్పూర్ నగరం), ఖైర్ (అలీఘర్), ఫుల్పూర్ ( ప్రయాగ్రాజ్) మరియు కుందర్కి (మొరాదాబాద్) స్థానాలకు త్వరలో ఉపఎన్నికల షెడ్యూల్ ఖరారు కానుంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు కూడా పూర్తి చేసింది.
ఉపఎన్నికలు జరగనున్న ఈ 10 అసెంబ్లీ స్థానాల్లో 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిషామౌ, కతేహరి, కర్హల్, మిల్కీపూర్, కుందర్కి సీట్లను సమాజ్వాదీ పార్టీ (%ఖ్రా%) గెలుచుకోగా, ఫూల్పూర్, ఘాజియాబాద్, మజ్హవాన్, ఖైర్ స్థానాల్లో బీజేపీ గెలుపొందింది. మీరాపూర్ స్థానంలో రాష్ట్రీయ లోక్దళ్ (%=ాణ%) గెలిచింది.

వీటిలో కాన్పూర్ నగరంలోని సిషామౌ ఎమ్మెల్యేగా ఉన్న సమాజ్వాదీ పార్టీ (%ఖ్రా%) నేత ఇర్ఫాన్ సోలంకి ఓ క్రిమినల్ కేసులో శిక్షకు గురవడంతో పదవి కోల్పోవాల్సి వచ్చింది. కర్హల్ ఎమ్మెల్యేగా ఉన్న సమాజ్వాదీ పార్టీ అధినేత, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ లోక్సభ ఎన్నికల్లో కన్నౌజ్ నుంచి ఎంపీగా గెలుపొందిన విషయం తెలిసిందే. అలాగే కతేహారి ఎమ్మెల్యేగా ఉన్న ఆ పార్టీ నేత లాల్జీ వర్మ అంబేద్కర్ నగర్ నుంచి ఎంపీగా గెలుపొందారు. ఇదే పార్టీకి చెందిన మిల్కీపూర్ ఎమ్మెల్యే అవధేశ్ ప్రసాద్ అయోధ్య నియోజకవర్గం నుంచి పోటీ చేసి బీజేపీని ఓడించి యావద్దేశం దృష్టిని ఆకట్టుకున్నారు. మరో ఎస్పీ ఎమ్మెల్యే (కుందర్కి) జియా-ఉర్-రెహమాన్ బర్? సంభల్ నుంచి ఎంపీగా గెలుపొందారు. వీరంతా తమ ఎమ్మెల్యే పదవులను వదులుకోవడంతో ఖాళీలు ఏర్పడ్డాయి.

బిజ్నోర్ నుంచి లోక్సభకు ఎన్నికైన తర్వాత రాష్ట్రీయ లోక్దళ్(%=ాణ%)కు చెందిన చందన్ చౌహాన్ ముజఫర్నగర్లోని మీరాపూర్ అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేశారు. ఘజియాబాద్ లోక్సభ స్థానానికి ఎంపీగా అతుల్ గార్గ్ ఎన్నికవడంతో ఘజియాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. మజాపూర్ ఎమ్మెల్యేగా ఉన్న వినోద్ కుమార్ బింద్ (బీజేపీ) భాదోహి నుంచి లోక్సభకు ఎన్నికయ్యారు. అదే పార్టీకి చెందిన అనూప్ సింగ్ అలియాస్ అనూప్ ప్రధాన్ బాల్మీకి హత్రాస్ లోక్సభ స్థానం నుండి ఎన్నికైన తరువాత అలీఘర్లోని ఖైర్ అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేశారు. కమలదళానికే చెందిన ప్రవీణ్ పటేల్ ఫూల్పూర్ ఎమ్మెల్యే నుంచి ఫూల్పూర్ ఎంపిగా గెలుపొందడంతో ఎమ్మెల్యే స్థానం ఖాళీ అయింది.

**రెండు కూటములకు ప్రతిష్టాత్మకం**

లోక్సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (%దీజ్పీ%)కి గట్టి ఎదురుదెబ్బ కొట్టిన రాష్ట్రాల్లో ఉత్తర్ప్రదేశ్ కీలకం. ఈ కారణంగా ఆ పార్టీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ సాధించలేక తమ సారథ్యంలోని 'నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (%చీణూ%)' కూటమిగా సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఇక్కడ విపక్ష కూటమి (%×.చీ.ఐ.×ూ%)లోని సమాజ్వాదీ పార్టీ (%ఖ్రా) -% కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్లు, రాజ్యాంగం పేరుతో బీజేపీకి కోలుకోలేని దెబ్బకొట్టాయి. ఇప్పటికే హర్యానా, జమ్ము-కాశ్మీర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇండి కూటమిదే అధికారం అంటూ అనేక ఎగ్జిట్ పోల్ సర్వేలు వెల్లడించాయి. ఈ ఊపులో ఉన్న విపక్ష కూటమి యూపీ ఉపఎన్నికల్లో కమలదళానికి కోలుకోలేని దెబ్బకొట్టాలని చూస్తున్నాయి. హర్యానా, జమ్ము కాశ్మీర్ పరాభవానికి యూపీ ఉపఎన్నికల్లో అన్ని స్థానాలను గెలుచుకుని ప్రతీకారం తీర్చుకోవాలన్న కసితో కాషాయదళం పనిచేస్తోంది. దీంతో రెండు కూటములకు ఈ ఉపఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి.

**మళ్లీ అదే నినాదం కుదరని పొత్తు బేరం**

లోక్సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామన్న విషయాల కంటే బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారు, రిజర్వేషన్లు తొలగిస్తారు అన్న ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది. అది ఉత్తర్ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో సత్ఫలితాలనిచ్చింది. త్వరలో జరగనున్న ఉపఎన్నికల్లోనూ ఇదే నినాదాన్ని కొనసాగించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో 'సంవిధాన్ బచావో సమ్మేళన్' (రాజ్యాంగాన్ని కాపాడే సదస్సులు) పేరుతో భారీ బహిరంగ సభలను నిర్వహిస్తోంది. పది అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటికే 2 చోట్ల సదస్సులు నిర్వహించామని, మిగతా 8 చోట్ల కూడా నిర్వహిస్తామని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ అజయ్ రాయ్ తెలిపారు.

కూటమిలో భాగంగా పొత్తు ధర్మం పాటిస్తూ సమాజ్వాదీతో కలిసి ఉపఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు రాయ్ చెప్పారు. అయితే ఇప్పటి వరకు రెండు పార్టీల మధ్య పొత్తుల బేరం కొలిక్కి రాలేదు. 10 స్థానాలకు 5 చోట్ల పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇది సమాజ్వాదీ పార్టీకి ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదు. లోక్సభ ఎన్నికల్లో పాటించిన నిష్పత్తి ప్రకారమే ఈ 10 స్థానాలను పంచుకోవాలని ఎస్పీ భావిస్తోంది. ఈ విషయంపై ఆ పార్టీ నేతలను ప్రశ్నించినప్పుడు.. తమ ఉమ్మడి లక్ష్యం బీజేపీని ఓడించడమేనని, ఆ విషయంలో రాజీ పడబోమని చెబుతున్నారు. పొత్తుల లెక్కలు తేల్చుకోడానికి రెండు పార్టీల నేతలు కూర్చుని నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు. ఏదైమైనా కలిసి పోటీ చేయడం పక్కా అని స్పష్టం చేస్తున్నారు.

ఇదిలా ఉంటే.. లోక్సభ ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవాల నుంచి పాఠాలు, గుణపాఠాలు నేర్చుకున్న కమలదళం మళ్లీ ఆ తప్పులు పునరావృతం చేయకుండా వీలుంటే అన్ని స్థానాలు గెలుచుకుని సత్తా చాటాలని చూస్తోంది. నిజానికి 10లో బీజేపీ సీట్లు 4 మాత్రమే. తమ సీట్లు తాము నిలబెట్టుకోవడంతో పాటు మిగతా సీట్లను గెలిస్తేనే మిగతా రాష్ట్రాల్లో ఓటమి పరాభవాన్ని కొంతైనా దిగమింగుకోవచ్చని భావిస్తోంది.


## నేడు పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా వినతుల స్వీకరణ.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 6, రిపబ్లిక్ న్యూస్ :** నేడు సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పి జి ఆర్ ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి నేడు సోమవారం ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కమ్ముకున్న పొంగమంచు



**దహెగాం, అక్టోబరు 6 రిపబ్లిక్ న్యూస్ :** మండలవ్యాప్తంగా ఆదివారం ఉదయం 8గంటల వరకు పొగమంచు కమ్ముకుంది. రహదారులపై వెళ్లే ప్రయాణికులు లైట్లువేసుకుని నడపాల్సివచ్చింది. పొగమంచుతో పత్తి, కూరగాయలపంటలకు నష్టంవాటిల్లుతుం దని వ్యవసాయశాఖాధి కారులు తెలిపారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# శరన్నవరాత్రులలో - ఇంద్రకీలాద్రిపై శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారం

త్రిపురు సుందరి లేదా మహా త్రిపుర సుందరి (షోడసి , లలిత మరియు రాజరాజేశ్వరి )రూపాలలో ఒక మహా విధ్యలలో ఒక స్వరూపం. సాక్ష్యాత్ ఆదిపరాశక్తి. ముల్లోకాలకి సుందరి కావున త్రిపుర సుందరి అంటారు. పదహారేళ్ళ వయస్సు కల పదహారు వివిధ కోరికలు కలది కావున షోడసి అని పిలుస్తారు.

త్రిపుర అనగా ముల్లోకములు. సుందరి అనగా అందమైనది. కావున త్రిపుర సుందరి అంటే ముల్లోకములని పాలించే సుందరి అని అర్థం.

అయితే త్రిపుర అనే పదానికి అర్థాలు అనేకం. ఈ దేవతకి ఉన్న మూడు వివిధ రూపాల వల్ల కూడా ఆ పేరు వచ్చినదని సిద్ధాంతము కలదు. భాస్కరాచార్యులు రచించిన త్రిపుర ఉపనిషత్తులో

ఈ దేవత మూడు రూపాలలో ఉంటుంది.

**స్థూల (భౌతికం):** ధ్యాన శ్లోకాలలో వివరించబడినది. బహిర్యాగంతో పూజించబడుతుంది.

సూక్ష్మ (సున్నితం): మూల మంత్రాలలో వివరించబడినది. జపంతో పూజించబడుతుంది.

**పర (మహోన్నతం):** అంతర్యాగం (యంత్ర-మంత్ర ప్రయోగాలతో) పూజించబడుతుంది.

కదంబవృక్షములు (కమిడి చెట్లు)వనముందు నివసించునదీ , ముని సముదాయమను కదంబవృక్షములను వికసిపంచేయు (ఆనందిప చేయు ) మేఘమాలయైనది , పర్వతముల కంటే ఎత్తైన నితంబు కలదీ , దేవతాస్త్రీలచే సేవింపబడునదీ, తామరలవంటి కన్నులు కలదీ , తొలకరిమబ్బు వలే నల్లనైనదీ , మూడు కన్నులు కల పరమేశ్వరుని ఇల్లాలు అగు త్రిపుర సుందరి.

పురాత్రయంలో రెండో శక్తి లలితా అమ్మవారు. దేవి ఉపసకులకు ఈమె ముఖ్య దేవత. త్రిగుణాతీతమైన కామేవ్వరీ స్వరూపము అమ్మ !

పంచదశాక్షరి మహా మంత్రానికి అధిష్టాన దేవతగా పూజిస్తారు లలితా మహా త్రిపుర సుందరి దేవిని. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి అమ్మవారు ! చెరుక గడ , విల్లు , పాశాంకుసాలను ధరించిన రూపంలో , కుడివైపున సరస్వతి దేవి , ఎడమవైపున లక్ష్మీ దేవి , సేవలు చేస్తు ఉండగా , లలితా దేవి భక్తులను అనుగ్రహిస్తుంది.

దారిద్రయ దుఖాలను తొలగించి , సకల ఐష్వర్య అభిష్టాలను అమ్మవారు సీద్ధింప చేస్తుంది.

ఈమే శ్రీ విద్యా స్వరూపిణి. సృష్టి , స్తితి , సమ్హార స్వరూపిణి ! కుంకుమ తో నిత్య పూజ చేసె సువాసీనులకు ఈ తల్లీ మాంగళ్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.

శ్రీచక్ర ఆరధన. కుంకుమ అర్చన , లలితా అష్టోత్తరముతో అమ్మని పూజించటం ద్వారా అమ్మ ప్రీతి చెందుతుంది. మాంగళ్య బలాన్ని కోరుతు సువాసీనులకి పూజ చెయ్యాలి.

శ్రీ చక్రం లో బిందువు ఒకటిగానే కనిపించిననూ శాంతమయి అయిన ఆ దేవి మూడు వివిధ శక్తుల సమాహారము.

ఇఛ్ఛా శక్తి : వామాదేవి , బ్రహ్మ యొక్క దేవేరి

జ్ఞాన శక్తి : జ్యేష్ఠాదేవి , విష్ణువు యొక్క దేవేరి

క్రియా శక్తి : రౌద్రి , శివుడు యొక్క దేవేరి

ఇవన్నీ సాక్ష్యాత్ అంబికా దేవి యొక్క రూపాంతరాలే

లలిత అనగా ఆటలు ఆడునది అని అర్థము. సృష్టి , స్థితి మరియు లయలు దేవి యొక్క ఆటలు.

మోక్ష దాయకాలైన ఏడు క్షేత్రములలో కంచి క్షేత్రం ఒకటి. ఒకసారి వేదవేదాంగపారంగతుడు అయిన అగస్త్య మహర్షి కంచి క్షేత్రానికి వచ్చి , కామక్షి దేవిని పూజించాడు. అనేక సంవత్సరములు తపస్సు చేసాడు.

అప్పుడు శ్రీ మహా విష్ణువు అతడికి హయగ్రీవ రూపములో ప్రత్యక్షమై ఎమి కొరిక అని అడగగా , మహర్షి ఆయ్నకు నమస్కరించి "పామరులైన ఈ మానవులు అందరికి మోక్షాన్ని పొందతానికి సులభమైన మార్గము ఎద్దైన ఉంటే , దానిని తెలియచెయ్యవల్సిందిగా ,లోక కల్యాణార్థం విష్ణువు మూర్తిని ప్రార్థన చేసాడు.

దానికి హయగ్రీవుడు "మానవులకు భుక్తిని , ముక్తిని , దేవతలకు శక్తిని అనుగ్రహించే తల్లి , లలితా పరాశక్తి మాత్రమే" అని చెప్పి ఆ లలితా చరిత్రను అగస్త్యుడికి వివరముగ తెలియచేసాడు.

అమ్మవారు భండాసురుడు అనే లోకపీడికుడను , పరమకీరతకుదను వధించే ఘట్టంలో దేవతలు అందరు అమ్మని ప్రార్థన చెయ్యగా , వారు చేసిన యాగం నుండి చిదగ్ని సంభుతిగా అమ్మ ఆవిర్భవించింది.

భండాసురుదిని వధించటం కోసమే , సమస్త లోకాలను , దేవజాతులను , ప్రకృతిని , ప్రాణకొటిని, వస్తుజాలాన్ని , మరల సృష్ఠించటం , సమ్రక్షించుకోవడం కోసమే అమ్మ ఆవిర్భవించింది. ఆ విధముగా ఉద్భవించిన లలితాదేవి శరీరము , ఉదయిస్తున్న వెయ్యి సూర్యుల కాంతి వలే ప్రకాసించింది.

అమ్మవారు సృష్టిలోని సౌందర్యమంతటికి అవధి ! అమ్మకి మించిన సౌందర్యము లేదు. భండాసురుదిని వధించే కార్యం లో , అద్భుతమైన ఆస్చర్యకరమైన యుద్ధం చేసిన లలితకు "కరాంగూళి నఖోత్పన్న నారయణ దశాకృతి " అనే నామం ఏర్పడింది.

అమ్మవారి నామాలను నిత్యం స్మరించుకునే వారి ఇంట సమస్తమైన శుభాలు జరుగుతాయి. దేవి భాగవతం , లలితోపాఖ్యానం నిత్యం పఠన వలన అమ్మ అనుగ్రహాన్ని పొందుతారు భక్తులు.

శ్రీ లలితా అష్టోత్తర శతనామావళి:

ఓం రజతాచలశృంగాగ్ర మధ్యస్థాయై నమః
ఓం హిమాచల మహావంశపావనాయై నమః
ఓం శంకారార్థాంగ సౌందర్య శరీరాయై నమః
ఓం లసన్మరకత స్వచ్చ విగ్రహాయై నమః
ఓం మహాతిశయ సౌందర్య లావణ్యాయై నమః

ఓం శశాంక శేఖర ప్రాణవల్లభాయై నమః
ఓం సదాపంచదశాత్మైక్య స్వరూపాయై నమః
ఓం వజ్రమాణీక్య కటకకిరీటాయై నమః
ఓం కస్తూరీతిలకోల్లాసిత నిటలాయై నమః
ఓం భస్మరేఖాంకిత లసన్మస్తకాయై నమః

ఓం వికచాంభోరుహ ధళ లోచనాయై నమః
ఓం శరచ్చాంపేయ పుష్పాభ నాసికాయై నమః
ఓం లసత్కాంచన తాటంక యుగళాయై నమః
ఓం మణిదర్పణ సంకాశ కపోలాయై నమః
ఓం తాంబూలపూరితస్మేర వదనాయై నమః

ఓం సుపక్వదాడిమీ బీజరదనాయై నమః
ఓం కంబుపూగ సమచ్చాయ కంధరాయై నమః
ఓం స్థూలముక్తాఫలోదార సుహారాయై నమః
ఓం గిరీశబద్ధమాంగళ్య మంగళాయై నమః
ఓం పద్మపాశాంకుశలసత్కరాబ్జాయై నమః

ఓం పద్మకైరవమందార సుమాలిన్యై నమః
ఓం సువర్ణకుంభయుగ్మాభ సుకుచాయై నమః
ఓం రమణీయ చతుర్బాహు సంయుక్తాయై నమః
ఓం కన కాంగద కేయూర భూషితాయై నమః
ఓం బృహత్సౌవర్ణ సౌందర్యవసనాయై నమః

ఓం బృహన్నితంబ విలసజ్జఘనాయై నమః
ఓం సౌభాగ్యజాత శృంగార మధ్యమాయై నమః
ఓం దివ్యభూషణ సందోహరంజితాయై నమః
ఓం పారిజాత గుణాధిక్య పదాబ్జాయై నమః
ఓం సుపద్మ రాగసంకాశ చరణాయై నమః

ఓం కామకోటి మహాపద్మ పీఠస్థాయై నమః
ఓం శ్రీకంఠనేత్రకుముద చంద్రికాయై నమః
ఓం సచామర రమావాణీ రజితాయై నమః
ఓం భక్తరక్షణ దాక్షిణ్య కటాక్షాయై నమః
ఓం భూతేశాలింగ నోద్భూత పులకాంగ్యై నమః

ఓం అనంగభంగ జనకాపాంగవీక్షణాయై నమః
ఓం బ్రహ్మోపేంద్ర శిరోరత్నరంజితాయై నమః
ఓం శచీముఖ్యామరవధూ సేవితాయై నమః
ఓం లీలాకల్పితబ్రహ్మాండ మండలాయై నమః
ఓం అమృతాదిమహాశక్తిసంవృతాయై నమః

ఓం ఏకాతపత్రసామ్రాజ్యదాయికాయై నమః
ఓం సనకాది సమారాధ్య పాదుకాయై నమః
ఓం దేవర్షిభిస్స్తూయమానవైభవాయై నమః
ఓం కలశోద్భవ దుర్వాసః పూజితాయై నమః
ఓం మత్తేభవక్త్ర షడ్వక్త్రవత్సలాయై నమః

ఓం చక్రరాజ మహాయంత్ర మధ్యవర్తిన్యై నమః
ఓం చిదగ్నికుండ సంభూత సుదేహాయై నమః
ఓం శశాంకఖండ సంయుక్త మకుటాయై నమః
ఓం మత్తహంసవధూ మందగమనాయై నమః
ఓం వందారు జనసందోహ వందితాయై నమః

ఓం అంతర్ముఖ జనానంద ఫలదాయై నమః
ఓం పతివ్రతాంగనాభీష్ట ఫలదాయై నమః
ఓం అవ్యాజకరుణా పూరపూరితాయై నమః
ఓం నితాంత సచ్చిదానంద సంయుక్తాయై నమః
ఓం సహస్రసూర్య సంయుక్త ప్రకాశాయై నమః

ఓం రత్నచింతామణి గృహమధ్యస్థాయై నమః
ఓం హానివృద్ధి గుణాధిక్యరహితాయై నమః
ఓం మహాపద్మాటవీ మధ్య నివాసాయై నమః
ఓం జాగ్రత్ స్వప్న సుషుప్తీనాం సాక్షిభూత్యై నమః
ఓం మహాపాపౌఘ పాపానం వినాశిన్యై నమః

ఓం దుష్టభీతి మహాభీతి భంజనాయై నమః
ఓం సమస్తదేవదనుజప్రేరకాయై నమః
ఓం సమస్త హృదయాంభోజ నిలయాయై నమః
ఓం అనాహత మహాపద్మ మందిరాయై నమః
ఓం సహస్రారసరోజాత వాసితాయై నమః

ఓం పునరావృత్తి రహిత పురస్థాయై నమః
ఓం వాణీగాయత్రీ సావిత్రీ సన్నుతాయై నమః
ఓం రమా భూమిసుతారాధ్య పదాబ్జాయై నమః
ఓం లోపాముద్రార్చిత శ్రీమచ్చరణాయై నమః
ఓం సహస్ర రతిసౌందర్య శరీరాయై నమః

ఓం భావనామాత్ర సంతుష్ట హృదయాయై నమః
ఓం సత్యసంపూర్ణ విజ్ఞాన సిద్దిదాయై నమః
ఓం శ్రీలోచన కృతోల్లాస ఫలదాయై నమః
ఓం శ్రీసుధాబ్ది మణిద్వీప మధ్యగాయై నమః
ఓం దక్షాధ్వర వినిర్భేదసాధనాయై నమః

ఓం శ్రీనాథ సోదరీభూత శోభితాయై నమః
ఓం చంద్రశేఖర భక్తార్తిభంజనాయై నమః
ఓం సర్వోపాధివినిర్ముక్తచైతన్యాయై నమః
ఓం నామపారాయణ అభీష్టఫలదాయై నమః
ఓం సృష్టిస్థితి తిరోధాన సంకల్పాయై నమః

ఓం శ్రీషోడశాక్షరీ మంత్రమధ్యగాయై నమః
ఓం అనాద్యంత స్వయంభూత దివ్యమూర్త్యై నమః
ఓం భక్తహంసపరాముఖ్య వియోగాయై నమః
ఓం మాతృమండల సంయుక్త లలితాయై నమః
ఓం భండదైత్య మహాసత్త్వ నాశనాయై నమః

ఓం క్రూరభండ శిరచ్ఛేద నిపుణాయై నమః
ఓం ధాత్రచ్యుత సురాధీశ సుఖదాయై నమః
ఓం రక్తాక్ష రక్తజిహ్వాది శిక్షణాయై నమః
ఓం చండముండ నిశుంభాది ఖండనాయై నమః
ఓం మహిషాసురదోర్వీర్య నిగ్రహాయై నమః

ఓం అభ్రకేశమహోత్సహ కారణాయై నమః
ఓం మహేశయుక్త నటనా తత్పరాయై నమః
ఓం నిజభర్తృముఖాంభోజ చింతనాయై నమః
ఓం వృషభధ్వజ విజ్ఞానభావనాయై నమః
ఓం జన్మమృత్య జరారోగ భంజనాయై నమః
ఓం విధేయముక్త విజ్ఞానసిద్దిదాయై నమః
ఓం కామక్రోధాది షడ్వర్గనాశనాయై నమః
ఓం రాజరాజార్చిత పదసరోజాయై నమః
ఓం సర్వవేదాంత సంసిద్ద సుతత్త్వాయై నమః
ఓం శ్రీ వీరభక్త విజ్ఞాన నిధానాయై నమః

ఓం అశేష దుష్ట దనుజసూదనాయై నమః
ఓం సాక్షాచ్ఛ్రీ దక్షిణామూర్తి మనోజ్ఞాయై నమః
ఓం హయమేధాగ్రసంపూజ్య మహిమాయై నమః
ఓం దక్షప్రజాపతి సుతావేషాఢ్యాయై నమః
ఓం సుమబాణేక్షుకోదండ్మండితాయై నమః

ఓం నిత్యయౌవన మాంగళ్యమంగళాయై నమః
ఓం మహాదేవ సమాయుక్తశరీరాయై నమః
ఓం మహాదేవరతౌత్సుక్య మహాదేవ్యై నమః

## శ్రీశైలంలో కూష్మాండా దుర్గా అలంకరణ

కూష్మాండా దుర్గా , నవదుర్గల్లో నాలుగో అవతారం. నవరాత్రుల్లో నాలుగో రోజైన ఆశ్వీయుజ శుద్ధ చవితి నాడు ఈ అమ్మవారిని పూజిస్తారు. "కు" అంటే చిన్న , "ఊష్మ" అంటే శక్తి , "అండా" అంటే విశ్వం. తన శక్తితో ఈ విశ్వాన్ని సృష్టించింది అని అర్థం.

ఈ అమ్మవారిని పూజిస్తే ఆరోగ్యం , ఐశ్వర్యం , శక్తీ లభిస్తాయని భక్తుల విశ్వాసం.

## రూపం

కుష్మాండా దుర్గా దేవి 8 చేతులతో ఉంటుంది. ఆ చేతులలో చక్రం , ఖడ్గం , గద , పాశం , ధనువు , బాణాలు , ఒక తేనె భాండం , ఒక రక్త భాండం ఉంటాయి. ఈ అమ్మవారి వాహనం పులి - సింహం.

## విశ్వ ఆవిర్భావం

ఈ విశ్వం లేనప్పుడు , అంతా చీకటే అలుముకున్నప్పుడు ఈ విశ్వాన్ని సృష్టించి , తన చిరునవ్వుతో వెలుగును ప్రసాదించింది అమ్మవారు.



సూర్యునికి వెలుగును ఇచ్చింది కుష్మాండా దుర్గాదేవి అని పురాణోక్తి. సూర్యుని మధ్యభాగంలో ఈ అమ్మవారు నివసిస్తుందని చెప్తుంది దేవీ పురాణం.

## త్రిమూర్తులు , త్రిమాతల సృష్టి

## మహాకాళీ

కుష్మాండా దుర్గాదేవి ఎడమ కంటి కాంతి నుంచి నల్లటి రూపంతో ఒక అమ్మవారు జనించింది. ఈమె చాలా ఉగ్ర స్వరూపమైనది. ఈ అమ్మవారికి పది తలలు , పది చేతులు , పది కాళ్ళు , 30 కళ్ళు , 30 చేతి వేళ్ళు , 30 కాలి వేళ్ళు ఉన్నాయి. చిందరవందరగా ఉండే జుట్టుతో , నాలుకలు బయట పెట్టి ఉంటుంది. ఆమె తెల్లటి పళ్ళు , తన 10 నాలుకలను కొరుకుతున్నట్టుగా ఉంటాయి. మండుతున్న చితిపై కూర్చుని ఉంటుంది ఈ అమ్మవారు. ఆయుధం , త్రిశూలం , చక్రం , బాణం , డాలు , తెంచిన రాక్షసుని తల , పుర్రె , నత్త గుల్ల , ధనువు , కర్ర ధరించి ఉంటుంది కాళీ. కూష్మాండా దేవి ఈమెకు మహాకాళీ అని పేరు పెట్టింది.

## మహాలక్ష్మి

కుష్మాండా దుర్గాదేవి మూడో కంటి నుంచి ఒక ఉగ్రమైన స్త్రీ ఉద్భవించింది. బంగారు వర్ణంలో ఉన్న ఈ అమ్మవారు 18 చేతులతో ఉంది. ఈమె కాషాయ రంగు వస్త్రాలు , కవచం , కిరీటం ధరించింది. ఆ చేతుల్లో గొడ్డలి , త్రిశూలం , చక్రం , గద , పిడుగు , బాణం , ఖడ్గం , కమలం , జపమాల , నత్తగుల్ల , ఘంట , ఉచ్చు , బల్లెం , కొరడా , ధనువు , డాలు , మధుకలశం , నీటిపాత్రలు పట్టుకుని ఉంది. కమలంపై కూర్చున్న ఈ అమ్మవారు మధువును తాగి , గట్టిగా గర్జించిందిట. అలా ఉన్న ఆ అమ్మవారికి కూష్మాండా దేవి మహాలక్ష్మి అని నామకరణం చేసింది.

## మహాసరస్వతి

కుష్మాండాదేవి కుడి కంటి కాంతి నుంచి శాంతమూర్తి అయి , తెల్లని శరీర ఛాయ కలిగిన ఒక స్త్రీ జనించింది. తెల్లటి బట్టలు కట్టుకుని , తలపై చంద్రవంకతో ఉన్న ఆమెకు 8 చేతులు ఉన్నాయి. వాటిలో త్రిశూలం , చక్రం , చిన్న ఢమరుకం , నత్తగుల్ల , ఘంట , విల్లు , నాగలి ఉన్నాయి. ఆమె ముఖం చంద్రబింబంలా వెలిగిపోతోంది. ముత్యాల నగలు అలంకరించుకున్న ఆమె రత్నాలతో చేసిన సింహాసనంపై కూర్చుని ఉంది. కుష్మాండాదేవి ఆమెను మహా సరస్వతి అని పిలిచింది.

## శక్తి

కుష్మాండాదేవి దృష్టి మహాకాళిపై పడగానే , ఆమె నుండి ఒక స్త్రీ , పురుషుడు పుట్టారు. పురుషునికి 5 ముఖాలు , 15 కళ్ళు , 10 చేతులు ఉన్నాయి. అతని చర్మం పులి చర్మంలా ఉంది. అతని మెడ చుట్టూ ఒక పాము ఉంది. తలపై చంద్రవంకను ధరించి ఉన్నాడు. అతని చేతుల్లో గొడ్డలి , జింక , బాణం , ధనువు , త్రిశూలం , పిడుగు , కపాలం , ఢమరుకం , జపమాల , కమండలం ఉన్నాయి. కూష్మాండా దుర్గా అతనికి శివుడు అని పేరు పెట్టింది. మహాకాళీ శరీరం నుంచి పుట్టిన స్త్రీ తెల్లగా ఉండి , నాలుగు చేతుల్లో పాశం , జపమాల పుస్తకం , కమలం ఉన్నాయి. ఆమెకు శక్తి అని పేరు పెట్టింది కుష్మాండా దేవి. ఇలా కలసి పుట్టిన శివుడు , శక్తి(సరస్వతీదేవి)లు అన్నాచెల్లెళ్ళు అని అంటారు.

## బ్రహ్మ , లక్ష్మీ

కుష్మాండా దేవి మహాలక్ష్మిని చూడగానే ఆమె శరీరం నుండి ఒక స్త్రీ , ఒక పురుషుడు వచ్చారు. నాలుగు ముఖాలతో , నాలుగు చేతులతో ఎరుపు రంగు శరీరంతో కాషాయ వస్త్రాలతో ఉన్నాడు. ఖరీదైన నగలు ధరించిన అతను తామరపువ్వు , పుస్తకం , జపమాల , కలశం పట్టుకుని ఉన్నాడు. అతనికి బ్రహ్మ అని పేరు పెట్టింది కుష్మాండా దేవి. స్త్రీకి నాలుగు చేతులు ఉన్నాయి. అందంగా , లేత ఎరుపు వర్ణంలో ఉన్న ఆమె పై రెండు చేతుల్లో తామరమొగ్గలు , కింద రెండు చేతులూ అభయ ముద్రలోనూ ఉన్నాయి. లెక్కలేనన్ని ఆభరణాలు ధరించి ఉంది అమె. కుష్మాండా దేవి ఆమెకు లక్ష్మి అని పేరు పెట్టి పిలిచింది. ఇలా కలసి పుట్టిన బ్రహ్మ, లక్ష్మీదేవిలు కూడా అన్నాచెల్లెళ్ళే.

## ధ్యాన శ్లోకం

"ఓం సురాసంపూర్ణ కలశం రుధిరప్లుత మేవ చ దధాన హస్త పద్మాభ్యాం కూష్మాండా శుభమస్తు


# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి

**వనపర్తి టౌన్, అక్టోబరు 6 రిపబ్లిక్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలబడుతోం దని ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి నివాసంలో 58 మందికి సీఎం సహాయనిధి నుంచి మం జూరైన చెక్కులను అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రె స్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల కు అండగా నిలబడి ఉంటుందని, ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ గడపకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ సైనికుల్లా తమ కర్తవ్యమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, ఓబీసీ జిల్లా చైర్మన్ కోట్ల రవి, ఫిషరీస్ జిల్లా చైర్మన్ నందిమల్ల యాదయ్య, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ, మైనార్టీ నాయకులు కమ్మర్ మియా, ఎండీ బాబా, సేవాదళ్ జానకి రాములు, కమర్ మియా, ఎండీ బాబా, సేవాదళ్ జానకి రాములు, రాగి వేణు, కోళ్ల వెంకటేష్, దేవన్న నాయుడు, జానంపేట నాగరాజు, గడ్డం వినోద్, వెంకటేశ్వర్ రెడ్డి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

**దుర్గామాత పూజలో**

వనపర్తి పట్టణంలోని 28వ వార్డు వెంగళ్‌రావు కాలనీలో కొలువైన దుర్గా మాత విగ్రహానికి జిల్లెల ఆదిత్యారెడ్డి ప్ర త్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర మంలో పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు. అంతేకాకుండా పట్టణంలోని ప లువురు బాధితులను పరామర్శించారు.



రాష్ట్రంలో ప్రజా పాలన

శ్రీరంగాపురం: రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రజా పాలన కొన సాగుతోందని దీంతో ప్రజలకు కొండంత అండ ఉందని ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకు లు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు ఆదివారం శ్రీరంగాపురం పట్టణంలో సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తుం దన్నారు. అనంతరం అనారోగ్యానికి గురైన యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ యాదవ్‌ను పరామర్శించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేం ద్ర ప్రసాద్ యాదవ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఎల్లస్వామి, మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com